


నవభూమి

నల్లగొండ

అనుబంధం

12 ఏప్రిల్,2025 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలి






**నీలగిరి,నవభూమి ఏప్రిల్ 11:-**చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనతను తగ్గించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునేలా ప్రోత్సాహించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ పార్వతి అన్నారు. శుక్రవారం బీట్ మార్కెట్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బీట్ మార్కెట్, రవీంద్రనగర్ అంగన్‌వాడీ కేంద్రాల గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషణ్ అభియాన్ కింద నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఫోషక ఆహార భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.చాలా మంది మహిళలు రక్త హీనతతో బాధ పడుతున్నారని దీనివల్ల శిశువులు బలహీనంగా, అనారోగ్యంతో జన్మించి చనిపోతున్నట్లు చెప్పారు. దీన్ని అదిగమించేందుకు ప్రభుత్వం పోషణ్ అభియాన్ పేరుతో వెయ్యి రోజుల కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు గర్భిణులు, బాలింతలు ఏ సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలనే అంశాలపై వారికి సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పోలోజు సావిత్రమ్మ, అలుగుబెల్లి రజిత, ఆశ వర్కర్లు ధనలక్ష్మీ, మమత, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం లబ్ధిదారులతో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎసి శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్





**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 11:-** మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ కి చెందిన సన్నబియ్యం లబ్ధిదారులు ఆటో నాగయ్య ఇంట్లో, శాంతి నగర్ కి చెందిన శ్రీలత ఇంట్లో సన్నబియ్యంతో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ ఏం.నారాయణ అమిత్, డీఎస్పీ కె.రాజశేఖర్రాజు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గుంజ శ్రీనివాస్, పొదిల వెంకన్న, కాంగ్రెస్ నాయకులుబిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ నాలుగు కుటుంబ సభ్యులకు 24 కిలోలు సన్నబియ్యం అందజేసారు. గతంలో దొడ్డు బియ్యం తినలేక బయట సన్నబియ్యం కొనుగోలు చేసి బియ్యంలో కలుపుకొని తినే వారం కానీ ఇప్పుడు నెలకు 1500 రూపాలు మాకు మిగులుతున్నాయన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శ్రీ వరవర రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలు

## నేడు శ్రీ వరవర రంగనాయక స్వామివారి కళ్యాణ మహోత్సవం



**కోదాడ ఏప్రిల్ 11 (నవభూమి ప్రతినిధి):** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి అధ్యయనోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రతిష్టాత్మకంగా శ్రీ వరవర రంగనాయక స్వామి వారి అధ్యయనోత్సవ , వార్షిక బ్రహ్మోత్సలు ఈనెల 8వ తేదీ నుండి మొదలు అయినాయని 14వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యంగా ఈనెల 12వ తేదీ అనగా నేడు రాత్రి 9 గంటలకు స్వామివారికి ఎదుర్కోలు మహోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 10 గంటలకు శ్రీ వరవర రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వరవర రంగనాయక స్వామి యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పురుషుల ఇన్విటేషన్ కాబట్టి పోటీలు శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా 12వ తేదీ అనగా నేడు ముగ్గుల పోటీలు, సాయంత్రం ఏడు గంటలకు డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీ నాడు ట్రాక్టర్ ట్రక్క రివర్స్ పోటీలు నిర్వహించబడునని తెలిపారు. రాత్రి 7 గంటలకు లైటింగ్ ప్రభల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆలయ చరిత్ర:సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గణపవరం గ్రామంలో వేంచేసివున్న శ్రీ వరవర రంగనాయక స్వామి వారి విశిష్టత ఏమనగా, పూర్వం రామానుజా ఆళ్వార్లు స్వయంగా సంసార బంధంలో చిక్కుకున్న వారికి ఉపదేశములను కారుణ్యముతో ప్రసాదించి వారిని



ఉద్దరించుటయే కాక, 74 సంస్థనాధిపతులను నియమించి మన సనాతన ధర్మమును ప్రచారం చేయు సమయములో ప్రతి ఒక్కరికి తెలుసుకో వాలనే కోరిక కలదని గ్రహించి "శ్రీ వైష్ణవ ఆలయములను" నిర్మింపచేసి నారు. ఈ కాలములోనిదే "లక్ష్మీనారాయణ, వరవరముని, శ్రీదేవి, భూదేవి, అండాళమ్మ దేవతామూర్తుల విగ్రహములచే నిర్మించబడిన శ్రీ వరవర రంగనారాయణ స్వామి వారి దేవాలయము. లక్ష్మీనారాయణ పరమ పదము నుండి శ్రీ రంగ విమానమున సత్యలోకమునకు వేంచేసి బ్రహ్మదేవుడిచే ఆరాధించబడెను. తర్వాత ఇక్ష్వాకుని ప్రార్ధనతో ఆయోధ్య నందు రఘుకులము, రాజులచే ఆరాధించబడెను. అనంతరం శ్రీరాముడు నారాయణుడను విభీషణుడుకు బహుకరించి లంకకు వెళ్ళమనెను. అట్టి సమయములో మార్గమధ్యమున విభీషణుడు నారాయణను శ్రీరంగం నందు దించెను. ఆ సమయంలో శ్రీరంగం , సౌందర్యమును చూసి లక్ష్మీ నారాయణుడు శ్రీరంగదామము నందు 'దక్షిణ' ముఖముగా చూస్తూ ఉండిపోయెను. అందువల్లనే శ్రీ రంగనాధ ఆలయములకు దక్షిణ ముఖ ద్వారం ఉండును. శ్రీ రామాయణంలో శ్రీరాముడు తన కులదైవం , ధనము అయిన 'శ్రీరంగనాధునికి తానే స్వయంగా తిరువారాధనము సమర్పించేవాడట. ఇంతటి మహాశక్తి కల్గిన, పిలిచిన వెంటనే పలికీ, వరాలిచ్చే శ్రీ వరవర రంగనాయక స్వామి ఆలయం మన గణపవరం గ్రామములో కొలువై ఉండుట జిల్లా వాసులకు అదృష్ట భాగ్యం.

# సూర్యాపేట కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన జర్నలిస్టులు



**సూర్యాపేట,నవభూమి:**జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ప్రభుత్వ అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలు ఇంకా మిగిలి ఉన్నాయి అంటే ఆయన బడుగు బలహీన అణగారిక వర్గాల కోసం సమాజంలో తారతమ్యాలు లేకుండా ముఖ్యంగా స్త్రీల విద్య కోసం ఎంతో కృషి చేశారు. జ్యోతిరావు పూలే ఆశయాల కోసం నిరంతరం జర్నలిస్టుల తరఫున సమాజంలో తారతమ్యాలు లేకుండా మనుషులమంతా సమానమైన అనే భావనతో మెలగాలని విధంగా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొని నివాళులర్పించారు.

## జర్నలిస్టు, న్యాయవాది, సబ్ రిజిస్ట్రార్‌లను సన్మానించిన బిసి జెఎసి




**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 11:-** మిర్యాలగూడ పట్టణం మహాత్మ జ్యోతిబాపూలే భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ రిజిస్టర్ బలరాంయాదవ్, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ , ఉత్తమ తెలుగు జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన గుండెపూరి వెంకటేశ్వర్లును బిసి జేఏసీ ఆధ్వర్యంలో కుల సంఘాలు ఉద్యోగ సంఘాలు సామాజిక సేవకులు బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ బీసీ రాష్ట్ర నాయకులు కోల సైదులు బీసీ రాష్ట్ర నాయకులు టి.అర్జున్ బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు యాదవ సంఘం అధ్యక్షులు చేగొండి మురళి యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్ డాక్టర్ రాజు, తిరుమలగిరి అశోక్, కొండయ్య నాయుడు పి సత్యనారాయణ, కడప వెంకటేశ్వర్లు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ కొండారం శ్రీనివాస్ దుగ్గి శ్రీనివాస్ పోగుల సైదులు అంజి బాబు సుదర్శన్ బాల శ్రీనివాస్ నాయుడు శీలం వీరస్వామి ఎర్రయ్య మధుసూదన్ మట్టయ్య భాస్కర్ అడ్వకేట్ నాయిని భాస్కర్ పృథ్వీరాజ్ బత్తుల కృష్ణ ఈశ్వర చారి బ్రహ్మ ముని పి శ్రీనివాస్ నక్క శ్రీనివాస్ పండిట్ శ్రీనివాస్ గంధం సైదులు నారాయణ అప్పారావులు పాల్గొన్నారు.

## సూర్యపేట నియోజకవర్గం టేకుమట్ల గ్రామంలో ఐ.కె.పి కేంద్రం -1ను ప్రారంభించిన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వాన్ని రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల కాలంలో 50 వేల కోట్ల ఖర్చు చేసిందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల కోసం పనిచేస్తుందని గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడానికి ధాన్యం కొనుగోలుదారుల పాత్ర లేకుండా చేయడానికి ప్రతి గ్రామంలో ఐ.కె.పి కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానిక పొదుపు బాధ్యతలు అప్పగించారన్నారు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి సీ.ఎం రేవంత్ రెడ్డి ప్రతి గ్రామంలో 2, ,3 ఐ.కె.పి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని దొడ్డు రకం ధాన్యానికి ఒక క్వింటాకు 2320 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని కాబట్టి గ్రామ రైతులు ఐ.కె.పి కేంద్రానికి తాము పండించిన ధాన్యం తామే మట్టి పేల్లలు లేకుండా తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం కాబట్టి రైతులు ఐ.కె.పి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పి సి సి అధికారి, ధారావత్ వెంకన్న, మాజీ ఎం,పీ,టీ,సీ చింత కేశవులు, సి సి సునీత, తండు శ్రీనివాస్, దయాకర్, దాసరి హేమలత, సూరారపు మంజుల, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి ఫూలే : ఎంపీడీవో వెంకటేశ్వరరావు

**పెన్‌పహాడ్ నవ భూమి::**గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే అని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. ఫూలే జయంతిని శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపీడీఓ వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని ఫూలే సేవలను కొనియాడారు.ఆనాటికే దళిత ఉద్ధరణ, దళిత బాలికల, మహిళా విద్య విముక్తి, సామాజిక విప్లవం ఫూలే దంపతుల ప్రత్యేకత అన్నారు. దళితుల కోసం ఫూలే దంపతులు జీవితాలనే త్యాగం చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,ఈసి మహేష్,శివ రాంకుమార్, బుచ్చన్న, అనూష, వెంకన్న, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులకు

# భారతరత్న ఇవ్వాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**నేరేడుచర్ల,నవభూమి:**భారతదేశంలో అత్యున్నత గౌరవ పురస్కార మైన భారత రత్న అవార్డు ను పూలే దంపతులకు ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... ఈ గౌరవపురస్కారానికి పూలే దంపతులు తప్ప భారతదేశం చరిత్రలో మరో జంట దొరకదని అసలు ప్రపంచంలోనే రెండు శరీరాలు ఒకే మనసుతో జీవితాంతము మానవ మార్పు కృషి చేసిన మహోన్నతమైన జంట మరొకటి ఈ భూమి మీద లేదని అది ఒక పూలే జంటకు మాత్రమే సాధ్యమైందని వారికి భారతరత్న ఇచ్చి కేంద్ర ప్రభుత్వం తమ గౌరవాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు. వెనుకబడ్డ బీసీ కులంలో పుట్టడం వల్లనే జ్యోతిరావు పూలే కు ఇంతవరకు భారతరత్న ఇవ్వలేదని అగ్రవర్ణాలు చెందిన అనేకమందికి ఈ దేశంలో భారతరత్న అవార్డు ఇచ్చారని, శూద్రుడైన చత్రపతి శివాజీని దేశం ముందు పెట్టింది పూలేనే అన్న విషయాన్ని అందరూ గ్రహించాలని జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలని కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపాలని, ఆనాటి సంఘసంస్కర్తలుగా పేర్మిన అనేకమంది అగ్రకులాల వారు తమ భార్యలకు ఎలాంటి చదువు చెప్పించలేదని కానీ జ్యోతిరావు పూలే తన భార్యను మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘన చరిత్ర ఆయనది అని ఈ దేశంలో అగ్ర కులాలు తమ చదువులకు పునాదులు వేసిన జంటగా పోలేరు చూడటం లేదని వారి నుంచి ఒక మేధావి కూడా వారి గురించి రాయడం మాట్లాడడం కల్పించడం లేదని వారిని గుర్తించి గౌరవించడం మన విధి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య ఇంజమూరి వెంకటయ్య వాసా పల్లయ్య సయ్యద్ అవిరేండ్ల నాగేందర్ హుస్సేన్ కొమర్రాజు వెంకట్ అంబటి బిక్షం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు సు రోజు సీతారాములు వడ్లమూడి ఉపేందర్ ముత్యాల భాస్కర్ నేరేడుచర్ల టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# మోడీ దిష్టిబొమ్మ దహనం



**గరిడేపల్లి,నవభూమి:** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నిరసిస్తూ వెలిదండ గ్రామం లోని బస్ స్టాండ్ సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేద్ర మోడీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాలిదశ ఉద్యమ కారుల నాయకులు మేకల నాగేశ్వరావు మాట్లాడు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై ప్రత్యేకంగా 50 రూపాయలు పెంచి. పెట్రోల్, డీజిల్ పై పరోక్షంగా ఎక్స్చేంజ్ డ్యూటీ 2% పెంచి రాష్ట్ర ప్రభుత్వం పై అదనపు భారం మోపింది అని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండలం కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ఆవలంబించే ఈ మైకరిని పూర్తిగా వ్యతిరేకిస్తునాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగాని సాంబయ్య, సర్పంచ్ ఆదూరి కోటయ్య, పార్టీ సినియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, చెనగాని రామయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగాని వెంకన్న, ఉప సర్పంచ్ చెనగాని జగన్, బెల్లంకొండ రఘు, ములకపల్లి నాగరాజు, గండు చిన స్వామి, చెనగాని కిషోర్, చెనగాని వీరప్రసాద్, దుగ్గి తిరపయ్య, గండు స్వామి, గండు రమేష్ ,గండు వీరబాబు, ఈసారపు లింగయ్య, ఆదూరి భరత్, గోపి, గండు గోపి, నూతన్, చెనగాని సైదులు, ఈసారపు నర్సయ్య, కామళ్ళ నర్సయ్య, గండు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిబాపూలే జయంతి



**గరిడేపల్లి-నవభూమి:** గడ్డిపల్లి మోడల్ స్కూల్లో "సంఘసంస్కర్త శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే జయంతి" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలను చైతన్యం చేసి, చదువు ద్వారానే భవిష్యత్తు ఉంటదని తెలిపి,మొట్టమొదటగా సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పించడమే కాకుండా, ఆమెను మొదటి టీచర్గా చేసిన ఘనత" శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే"కే దక్కుతుంది. అణగారిన వర్గాలకు "సత్య శోధక సమాజం" ద్వారా చైతన్య పరుస్తూ, ప్రజలలో ఉన్న బానిసత్వాన్ని, మూఢ నమ్మకాలను పారద్రోలిన,"సంఘసంస్కర్త శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే " అని ప్రిన్సిపాల్ "డాక్టర్. జంపాల ప్రసన్న కుమారి" తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సతీష్, శైలజ,శ్రావణ్, విష్ణు,డాక్టర్. కందుల. శివకృష్ణ,శాంతి ప్రియ,రహమాన్ బీ,దామ్ల,మల్లిఖార్జున్ రెడ్డి, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం





**కోదాడ ఏప్రిల్ 11(నవభూమి ప్రతినిధి):** అయ్యప్ప స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో దేవాలయ కమిటీ వారి సహకారంతో శ్రీ మణికంఠ భక్త బృందం సభ్యులు అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు , మున్సిపాలిటీ మాజీ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు దేవాలయ కార్యదర్శి చల్లా రామూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి సురభి నరసయ్య , మణికంఠ భక్త బృంద సభ్యులు రావెళ్ల కృష్ణారావు చౌదరి, తూముల శివప్రసాద్ గురుస్వామి, ఈదుల పురం శీను గురుస్వామి, తమ్మన వెంకట నాగ అవతారం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి సోమేశ్వరరావు, ఓరుగంటి శీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జ్యోతిరావు పూలే 198వ జయంతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 11:** అందరికీ విద్య హక్కు, సమాజంలో సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జ్యోతిరావు పూలే అని మున్సిపల్ చైర్మన్ అంజన్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో శుక్రవారం ముక్తాపూర్ లో బాబు జ్యోతిరావు పూలే 19వ జయంతిని మహనీయుల జయంతోత్సవాల కమిటీ చైర్మన్ కొండమడుగు మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి బాబు జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, సమ సమాజ స్థాపన లక్ష్యంగా పనిచేసిన మహానయుడు బాబు జ్యోతిరావు పూలే అని వారు అన్నారు మహిళల కూడా విద్య ఎంతో ప్రాధాన్యతమని ఎన్నో పోరాటాలు చేసి మహిళా అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు బాబు జ్యోతిరావు పూలే అని వారు కొనియాడారు ఆయన చూపిన మార్గంలో మనమందరం ప్రయాణించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ కొండమడుగు ఎల్ల స్వామి, గౌరవ సలహాదారులు కొండమడుగు రాజు, అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులు కొండమడుగు స్వామి, పవర్ యువజన సంఘం అధ్యక్షులు కొండమడుగు కుమార్, మాజీ సర్పంచ్ లు దా రెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచంద్ర గౌడ్, కొండమడుగు ఎల్లమ్మ మైసయ్య, సిద్ధగోని రాజ మల్లేష్ గౌడ్ ,గుండు రమేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండమడుగు రవి, లక్ష డబ్బులు వెయ్యి గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు కొండమడుగు మల్లేష్, నాయకులు దారెడ్డి దామోదర్ రెడ్డి ,నక్కల రాజిరెడ్డి, ఈటమునినరేందర, కొండమడుగు భీమయ్య, కొండమడుగు రాజేశ్వర్ , ఎడ మౌని అంజయ్య, జక్కల ఐలయ్య, కొండమడుగు రోషన్ ,కొండమడుగు శివరాజ్, మీసాల శీను, కొమ్ము జగన్, పోతగల ధనంజయ, దేవి గారి ధనంజయ, పోతగల నరసింహ, కొండమడుగు నరేందర్, రవి, ఉప్పలయ్య, బాలయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**గరిడేపల్లి, నవ భూమి:** ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్సవ సభకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్ది నరసింహారెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి నటించే ముఖ్యమంత్రి అని చంద్రబాబునాయుడు మోడీ వెనక నుండి నడిపిస్తునన్నారు. తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష బిఆర్ఎస్ పార్టీని అని అన్నారు. ప్రజా సమస్యలపై అటు అసెంబ్లీలో ఇటు ప్రజల్లో ప్రజల పక్షాన పోరాడేది టిఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. ఈనెల 14న హుజూర్నగర్లో జరిగే నియోజకవర్గ సన్నాక సమావేశానికి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజితోత్సవ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరైన గడ్డిపల్లి గ్రామానికి చెందిన బెక్కం వినోద్కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 42 వేల చిక్కును బాధితుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో..లి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకురాలు కడియం స్వప్న, మా శెట్టి శ్రీహరి, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, సర్పంచులు సుధీర్, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, నకరికంటి ప్రసాద్, బానోతు వెంకటేశ్వర్లు, కుక్కడం గురవయ్య గాలి రామకృష్ణ, ఎంపీటీసీలు శోభన్ బాబు, వెంకటరెడ్డి మహమ్మద్ రాజమౌళి, ప్రధాని సైదులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ హేమ్లు నాయక్, పెండెం వెంకట్ రాములు, సతీష్, నాగుల్ మీరా, వెంకటేశ్వర్లు చామకూరి అంజి, కానుగు నగేష్, నరేందర్ నాయక్, కానుగు నగేష్, గోపాల్, సుందరయ్య, బండా వెంకట నర్సిరెడ్డి, అనంతు చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ ఓ డాక్టర్ కోటాచలం



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ కోటాచలం తనిఖీ చేశారు అందులో భాగంగా సబ్ సెంటర్ వారీగా అన్ని జాతీయ కార్యక్రమాలపై రివ్యూ చేశారు. గవర్నమెంట్ ఆసుపత్రులలో జరిగిన కాన్పుల గురించి రివ్యూ చేశారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో కాన్పులు చేసుకునే విధంగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహిం చాలన్నారు. ఎన్సీడీ కార్యక్రమం గురించి మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన వారందరూ తప్పనిసరిగా బిపి షుగర్ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు మరియు ప్రస్తుత వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ వారి యొక్క పనులను ఉదయం 11 గంటల లోపు మరియు సాయంత్రం నాలుగు గంటల తర్వాత చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు అన్నారు ఆ సమయంలో తప్పనిసరిగా గొడుగు తీసుకుని వెళ్లాలన్నారు. ఓ ఆర్ ఎస్ పాకెట్లను( ఓఆర్ఎస్ కార్నర్స్ ) అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వేసవికాలంలో తీసుకునే జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలన్నారు ఓఆర్ఎస్ పాకెట్లను అందజేయాలన్నారు వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు,వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలన్నారు వేసవికాలంలో తీసుకునే జాగ్రత్తల గురించి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాజియ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం లక్షణాలు ఉన్నవారు తప్పకుండా తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు.

# అత్యుత్తమ సేవలతో ఇండియాలో నెంబర్ వన్ స్థాయికి చేరుకున్న డైకిన్ కూలింగ్ సిస్టమ్స్

### రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.కుటుంబరావు

**మిర్యాలగూడ నవభూమి,ఏప్రిల్ 11:–** అత్యుత్తమ సేవలతో, కూలింగ్ సిస్టమ్ ను అందజేయడంలో డైకిన్ సంస్థ ఇండియాలో నెంబర్ వన్ బ్రాండ్ గా ఉందన్నారు. సంస్థ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.కుటుంబరావు. శుక్రవారం పట్టణంలోనీ రాజీవ్ చౌక్ వద్ద రేస్ కూల్ సిస్టం పేరిట ఏర్పాటుచేసిన నూతన షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో డైకిన్ కూలింగ్ సిస్టమ్లు, ఏసీలు రిఫ్రిజిరేటర్లు, గృహ, కమర్షియల్ అవసరాలకు అందజేస్తున్నామని, గత సంవత్సరం 13 వేల కోట్ల టర్నోవర్ తో ఇండియాలో నెంబర్ వన్ స్థానంలో ఉన్నామన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ ప్రజలకు అందుబాటులో కి తెచ్చేందుకు నూతనంగా షో రూమ్ను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. షో రూమ్ లో సేల్స్, సర్వీస్ కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అవకాశాన్ని మిర్యాలగూడ ప్రాంతం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ తెలంగాణ ఏరియా మేనేజర్ గణేష్ రావు, ఆర్ఏ హెడ్ టి. జగదీష్, ఏరియా సేల్స్ మేనేజర్ గిరీష్, యజమాన్యం ఎస్. ఆంజనేయబాబు, ఎల్. వేణుగోపాల్, సర్వీస్ బ్రాంచ్ మేనేజర్ నరసింహారెడ్డి, సేల్స్ ఆఫీసర్ చరణ్ తేజ్, లక్ష్మణ్, క్రాంతికుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.



# ప్రత్యేక అలంకరణలో లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి



**సూర్యాపేట-నవభూమి:** కేంద్రంలో పిల్లలమర్రి గ్రామంలో మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి తదుపరి అష్టోత్తర శతనామావళి చేశారు. అర్చకుడు మాట్లాడుతూ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు మరియు అలంకరణ నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి తరిం చగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల హరిప్రసాద్, చైర్మన్ గుకంటి రాజబాబు, భక్తులు బొమ్మిడిల చెన్నకేశవులు, ముడుంబై సారిక, గుజ్జా శ్రీదేవి, గవ్వ విజయలక్ష్మి, మీ రెడ్డి సువర్ణ, సోమ గాని అనిత, తదితరులు పాల్గొన్నారు.

# చెస్ ఫాస్టెస్ట్ చెక్ మ్యాట్‌లో వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయం

### నోబుల్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ కార్తికేయకు అందజేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 11:-** చెస్ ఫాస్టెస్ట్ చెక్ మ్యాట్ నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ చదరంగంలో చిన్నవయసులో గుండా కార్తికేయ సాధించడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని డైమండ్ చెస్ అకాడమీ కార్యాలయంలో మాస్టర్ కార్తికేయకు నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు మనవడు నారా దేవాన్ష్ రికార్డు11:59 నిమిషాలను బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన కార్తికేయ సరికొత్త ప్రపంచ రికార్డు చెస్ లో నెలకొల్పడం రాష్ట్రానికి గర్వకారమన్నారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమీ కోచ్ అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ, కార్తికేయ, తల్లిదండ్రులు మహా టీవీ రిపోర్టర్ మహేష్ చంద్రకళకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో దామరచర్ల తహసిల్దార్ జవహర్, డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్,మాశెట్టి గీతాడైమండ్, సీనియర్ జర్నలిస్టులు ఖాజ హామీదుద్దీన్, ఎండి.అస్లాం, ప్రభ జి.వెంకన్న, కలిమెల నాగయ్య, నాజీమ్, రాంప్రసాద్, మంద సైదులు, నరేందర్రెడ్డి, అశోక్, రమేష్, వెంకట్, మహేష్, జయరాజ్, మనోజ్, నాగేందర్, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.




# కనీస మద్దతు ధర చట్టం చేయాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 11:-** పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న రైతు సంఘం ఏర్పడిందని చెప్పారు రైతులు వేశా కార్మికులు గ్రామీణ పేదలను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసేందుకు సంఘం ఏర్పడినట్లు తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు రైతు సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటాలు చేస్తుందన్నారు. రైతు విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు యాసంగి సీజన్లో మిల్లర్లు అన్ని రకాల పంటలు కొనుగోలు చేసే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఢిల్లీలో 13 నెలల పాటు రైతులు ఉద్యమాలు చేశారని వాటి స్ఫూర్తితో భవిష్యత్తులో రైతులు మరింత బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మండల కార్యదర్శి రవినాయక్ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి భవాండ్ల పాండు,రేమిడల పరశురాములు, మహిళా రైతు సంఘం జిల్లా అధ్యక్షురాలు ఊర్మిల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు,తిరుపతి రామ్మూర్తి, కందుకూరి రమేష్, కోడిరెక్క మల్లయ్య, గోవర్దన, పులమ్మ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వమే సాధ్యం

### పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ గౌడ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 11:** ప్రజా సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వమే సాధ్యమని పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ గౌడ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పదో వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దొడ్డమోని కృష్ణ యాదవ్ కు 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా శుక్రవారం అట్టి చెక్కుని బాధ్యత కుటుంబానికి ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్నవారికి వరంలా మారిందని ఆయన తెలిపారు. గతంలో ఐదు లక్షల రూపాయలు ఉన్న ఈ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 లక్షల రూపాయలు మార్చిందని ఈ పథకాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కార్య దర్శి మోట మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి చేరాల సుధీర్, పదో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఛేరాల మహేందర్, నాయకులు వంగూరి బాలకృష్ణ,, శ్రీకాంత్, విజయ్, సతీష్ ,తదితరులు ఉన్నారు.

### వెండితెరపై కనిపించబోతున్న సింగిరెడ్డిపాలెం వాసి

**పెన్‌పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 11(నవభూమి ):** పెన్ పహాడ్ మండల పరిధిలోని సింగరెడ్డి పాలెం గ్రామానికి చెందిన నటుడు నితిన్ భోగరాజు సినిమా రంగంపై ఆసక్తితో మొదట్లో చిన్న చిన్న షార్ట్ ఫిలిమ్స్ చేయడం జరిగింది. అంతేకాకుండా తన అంతిమ లక్ష్యం వెండితెరపై కనిపించడం లక్ష్యంగా పెట్టుకుని హైదరాబాద్‌కి వెళ్లి ఒడిదుడుకులు ఎదుర్కొని పట్టు వదలకుండా నటనపై శిక్షణ పొంది అంతిమంగా అమృత సత్యనారాయణ క్రియేషన్స్ బ్యానర్‌లో డైరెక్టర్ తిరుపతిపల్లె హీరో అవినాష్ వర్మ వారి కాంబినేషన్లో వచ్చిన చిత్రం జగమెరిగిన సత్యం చిత్రం లో ప్రతి నాయకుడు(విలన్) పాత్ర పోషించడం జరిగింది . ఈ చిత్రం ఈనెల 18 న సినిమా థియేటర్లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నితిన్ స్నేహితులు తల్లిదండ్రులు బంధువులు సింగరేడ్డి పాలెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సినిమా రంగంలో ఇంకా బాగా రాణించాలని కోరుకుంటున్నారు.

# పూలెకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 11:-** మహాత్మా జ్యోతి రావు పూలే198వ జయంతి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలసి పట్టణంలోని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూసుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయిత పూలే అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశారన్నారు.మహిళలు, అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి తన కృషిని కొనసాగించారన్నారు. పూలే తన భార్య సావిత్రిభాయి పూలేతో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభిం చారన్నారు. పూలే అనుచరులు, అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారన్నారు. దేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాంన్నారు.పూలే కలలు కన్న సమాజం నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కుల గణన నిర్వహించారన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి వారి అభ్యున్నతిని పెంచేందుకు కృషి చేశారన్నారు. జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రి బాయ్ పూలే మహిళా అభ్యున్నతి కోసం వారికి విద్యను అందించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని అన్నారు.పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్



**సూర్యాపేట,నవభూమి:** మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, అన్నారు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన త్యాగాలను సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు, సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగే నా పూలే జీవితం ఆదర్శనీయం అందరికీ అని కొనియాడారు. సామాజిక కార్యకర్తగా వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘసంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడు అన్నారు, సమాజంలో వివక్షకు తావు లేదని సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని తెలిపారు. వెనుకబడిన వర్గాలు దళిత జనోద్ధారణకు ఆయన ఎంచుకున్న బాట అనుసరించ మార్గం సమాజసేస్ను కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సాధికార కథ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. 6 గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూపాయలు 500 గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికీ అమలు చేస్తుందన్నారు. పూజ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారిక ప్రతినిధి చెక్లం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కరిముల్లా, జావిద్ బేక్ , బద్దం విష్ణు ,కుంభం రాజేందర్, నాగుల వాసు, సిరివెళ్ల శబరినాథ్, దివ్య, మాదంశెట్టి సందీప్, పిడమర్తి శంకర్, గడ్డం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

## విద్యపై యువతలో చైతన్యం కల్పిద్దాం

## రాష్ట్ర అధ్యక్షులు రణపంగ శ్రవణ్ పూలే

**పెన్‌పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 11 (నవభూమి ):** బహుజనుల మహానాయకుడు, సామాజిక సమానత్వానికి పునాది వేసిన విజ్ఞాన యోధుడు మహాత్మా జ్యోతిరావు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, బహుజన సమాజ్ పార్టీ. తెలుగుదేశం పార్టీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం. బహుజన.విద్యార్థి ఉద్యమ నాయకులు రణపంగ శ్రవణ్ పులే మాట్లాడుతూ “ఈ ప్రభుత్వాలు పూలే గారి ఆశయాలను పక్కన పెట్టి, బడుగు బలహీన వర్గాలకు విద్యా అవకాశాలు తగ్గిస్తున్నాయి.అని స్కాలర్‌షిప్‌లు తగ్గించటం, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు న్యాయం జరగకపోవటం తగదు. అని ఇది సామాజిక న్యాయంపై చేసిన దాడి. అని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి యువత ఫోన్ పట్టుకుని రీల్‌లలో కాదు, పుస్తకం పట్టుకుని భవిష్యత్తును మార్చే యోధులుగా మారాలి.అన్నారు చదువే యువతను గౌరవ స్థాయికి తీసుకెళ్తుంది. పూలే ఆశయాలను నెరవేర్చాలంటే విద్యే ఆయుధంగా మారాలి” అని స్పష్టం చేశారు

తాను.ఎప్పుడూ విద్యా పోరాటానికి ముందుంటానని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి, బహుజన పేద విద్యార్థులకు చదువు, ఉద్యోగాల్లో హక్కులు సాధించే దిశగా పోరాటం కొనసాగుతుంది” అని అన్నారు. ఈ కార్యక్రమం లో నరసింహారావు. సురేష్ బాబు అమరారపు సతీష్ ప్రేమ్ ఇంజమూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి చెక్కులు పంపిణీ చేసిన పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట,నవభూమి:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సీఎం.ఆర్ఎఫ్ చెక్కులను శ్రీరాములు అశోక్, కు 60 వేల రూపాయలు చింతలచెరువు ధరావత్ తరుణ్, 40 500/- ఐదో వార్డ్ వస్త్రం తండా బాధితులకు చెక్కులు అందజేసిన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 700 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఖర్చు చేశారని రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటు పడుతుందని లక్షల ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యం శాలలో చికిత్స చేసుకోవాలనుకునే వారికి సీఎం.ఆర్ఎఫ్ పథకం ఉన్నత అండగా ఉంటుందన్నారు ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. పార్టీలకు అతీతంగా బాధ్యులు ఎవరు వచ్చినా సీఎం రిలీఫ్ ఫండ్ ఖచ్చితంగా అందిస్తామని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి తెలిపారు.

# డైమండ్ చెస్ సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

## ఇంటర్నేషనల్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో చెస్ అకాడమీ








**మిర్యాలగూడ ఏప్రిల్ 11:-** చదరంగం క్రీడతో మేధస్సు పెరుగుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలో ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో నడుస్తున్న డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో చెస్ సమ్మర్ క్యాంపును సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం మెదడుకు మేతన్నారు. వేసవి సెలవులలో చిన్నారులు, విద్యార్థులకు చెస్ క్రీడలు ఎంతోగానో మానసిక, శారీరక వికాసానికి దోహద పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ మాట్లాడుతూ డైమండ్ చెస్ అకాడమీ ద్వారా గ్రామీణ చెస్ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. తన వద్ద శిక్షణ పొందిన చాలామంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి పతకాలు మెమొంటోలు అవార్డులు పొందారన్నారు. సమ్మర్ క్యాంప్, ఆన్ లైన్ ద్వారా చెస్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న ఉత్సాహవంతులైన చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దివ్యశ్రీ కోరారు. కార్యక్రమంలోదామరచర్ల తహసిల్దార్ జవహర్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ సెక్రటరీ, డైమండ్ నేత్రనిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్, మాశెట్టి గీత జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు, శిశువులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి:

## ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ మమత



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 11:-** గర్భిణీలు బాలింతలు శిశువులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. శుక్రవారం ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని, ఆలగడప సెక్టార్ పరిధి రుద్రారం అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని శుక్రవారం షెడ్యూల్ ప్రకారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాజెక్టు ఆఫీసర్ మమత మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు లబ్ధిదారులకు వివిధ రకాల పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా పరిసర ప్రాంతాలలో చౌకగా లభించే చిరుధాన్యాలను ఉపయోగించి ఆరోగ్యకర ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆహార భద్రత పాటించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తల్లులను కోరారు. అదేవిధంగా పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీలు, బాలింతలు తగు ఆహార నియమాలు పాటిస్తూ, సమతుల ఆహారాన్ని తీసుకుంటూ, రోజువారీ జీవితంలో చిరుధాన్యాలను ఒక భాగంగా చేసుకోవాలని వివరించారు. అదేవిధంగా సెక్టార్ సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యలక్ష్మి ఒక్కపూట సంపూర్ణ భోజనం లబ్ధిదారులు అంగన్వాడీ కేంద్రంలో తిని వెళ్లాలని అవగాహన కల్పించారు.కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ ఎస్.రాధికగ్రామపంచాయతీ కార్యదర్శి సైదులు, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత

ఎఎన్ఎం ప్రమీలఆశా కార్యకర్త హైమావతిఅంగన్వాడీ టీచర్స్ పద్మావతి, అనూష, నాగమ్మ, పూలమ్మ,, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, లబ్ధిదారులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# పేదల కోసం పనిచేసేది కమ్యూనిస్టులే..

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేశ్



**మిర్యాలగూడ ఏప్రిల్ 11-** పేదల కోసం పనిచేసేది ఎర్రజెండా పార్టీ మాత్రమేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం ప్రకాష్ నగర్ భిక్షానాయక్ స్థూపం వద్ద ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం వారి సంక్షేమం కోసం పాలకులపై రాజీలేని పోరాటాలు చేస్తున్నది ఎర్రజెండా మాత్రమేనన్నారు, పేదలు ఎర్రజెండాకు అండగా నిలవాలన్నారు. బిక్ష నాయక్ రిక్షా కార్మికుడిగా ఉండి రిక్షా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేశారని పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు ఆయన చనిపోయి 46 సంవత్సరాలవుతున్న ప్రకాష్ నగర్, బాపూజీ నగర్ ప్రజలు, కార్మికులు నేటికీ గుర్తుంచుకొని వర్ధంతిని నిర్వహించడం ఆయన చేసిన ఉద్యమానికి స్ఫూర్తిదాయకమన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేస్తామని ప్రజలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర సిపిఎం వన్, టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి భవాండ్ల పాండు మండల కార్యదర్శి రవినాయక్ నాయకులు దేశిరంనాయక్, తిరుపతి రామ్మూర్తి,రాంచంద్రు, జగన్ నాయక్, గోవర్దనా, సాంబ నాయక్, నిరంజన్, రాము, పులమ్మా, లక్ష్మీనారాయణ, ఉన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.